# పరస్పర బేరాలు

**-పదవీ విరమణకు చేరువలో ఉన్న ఉపాధ్యాయులు.. ఏ జిల్లాకైనా వెళ్లేందుకు సిద్ధం**

**-కోరుకున్న జిల్లాకు వచ్చేందుకు జూనియర్ల ప్రయత్నాలు**

**-దరఖాస్తులకు 30 వరకు గడువు**

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

జీవో 317 కారణంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం తాజాగా స్పౌజ్, అనారోగ్యం, పరస్పర బదిలీలకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో మ్యూచువల్ బదిలీల కోసం పెద్దఎత్తున బేరాలు సాగుతున్నాయి. మ్యూచువల్ బదిలీ జరగాలంటే మరొకరి అంగీకారం అవసరం. ఇద్దరి సమ్మతితోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులకు ఈ నెల 30 వరకు గడువు ఉంది. జీవో 317 వల్ల సొంత జిల్లాలను వదిలి ఇతర జిల్లాలకు వెళ్లినవారు పరస్పర బదిలీకి సిద్ధమయ్యే వారికోసం అన్వేషణ మొదలుపెట్టారు. టీచర్ల వాట్సప్ గ్రూపుల్లో తమ వివరాలు, మొబైల్ నంబర్లు పోస్టు చేస్తున్నారు. తెలిసిన టీచర్లకు ఫోన్లు చేసి మరీ వాకబు చేస్తున్నారు.

**2012, 2017 డీఎస్సీల్లో ఎంపికైనవారిలో..**

జీవో 317లో స్థానికతను కాకుండా సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని జిల్లాలు కేటాయించిన సంగతి తెలిసిందే. దాంతో సీనియర్లు తాము కోరుకున్న, సొంత జిల్లాల్లోనే కొనసాగారు. జూనియర్ ఉపాధ్యాయులు మాత్రం మారుమూల జిల్లాలకు వెళ్లాల్సి వచ్చింది. 2022 మార్చిలోనే పరస్పర బదిలీలకు అనుమతి ఇచ్చినప్పుడు వందల మంది అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఇప్పుడు మరోసారి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 2012, 2017 డీఎస్సీల్లో ఎంపికైనవారిలో ఎక్కువ మంది సొంత జిల్లాలకు తిరిగివచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. స్పౌజ్ కేటగిరీలో అవకాశం దొరకని పరిస్థితి ఉన్నవారు కూడా పరస్పర బదిలీకి ముందుకొస్తున్నారు. పరస్పర బదిలీ కోరుకుంటున్న ఇద్దరిలో ఒకరు జీవో 317 ద్వారా నష్టపోయిన వారై ఉండాలన్న నిబంధన ఈసారీ అమలులో ఉంటుందని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. కాగా, ఏడాదిలోపు పదవీ విరమణ పొందేవారు ఏ జిల్లాకైనా వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. రాష్ట్రంలోని ఏ జిల్లాకైనా పరస్పర బదిలీపై వెళ్లేందుకు నేను సిద్ధం- కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ స్కూల్ అసిస్టెంట్ హైదరాబాద్‌లో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నా. మహబూబ్‌నగర్‌కు వెళ్లేందుకు సిద్ధం. ఎవరైనా ఆసక్తి ఉంటే సంప్రదించండి- ఓ ఉపాధ్యాయిని కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల్లో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా. మ్యూచువల్ బదిలీకి ఆసక్తి ఉన్నవారు సంప్రదించగలరు- ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన ఓ ఎస్జీటీ. ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన వాట్సప్ గ్రూపుల్లో కనిపిస్తున్న సంభాషణ



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఇందిరమ్మ ఇండ్లు మొబైల్ యాప్

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణలోని ఇండ్లులేని పేదలకు తీపి కబురు.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ల ఎంపిక కోసం ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. త్వరలోనే లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వనున్నారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం డిజైన్ చేసిన ప్రత్యేక యాప్, మోడల్ హౌజ్ నిర్మాణాలను సీఎం రేవంత్ లాంచ్ చేశారు. సెక్రటేరియ ట్ వేదికగా.. డిప్యూటీ సీఎం భట్టి, తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి,ఈ ఏడా ది తెలంగాణ వ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడుతామని అన్నారు. ఇందు కోసం ఈ ఏడాది రూ. 22,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడిం చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ప్రజాపాలనలో అం దిన అప్లికేషన్ల ఆధారంగా లబ్దిదారులను గుర్తించేం దుకు మొబైల్ యాప్ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రజా పాలనలో ఎటువంటి పైరవీలకు, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా అర్హులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్టు చెప్పారు. తొలి విడతలో ఒక్కో నియో జక వర్గానికి 3500 ఇళ్లను ఈ పథకం ద్వారా కేటాయి స్తామన్నారు. ప్రభుత్వం అందించే సాయంతో పాటుగా ఆర్థిక స్థోమత ఉన్నవారు తమకు నచ్చినట్లు ఇళ్లను నిర్మించుకోవచ్చునని చెప్పారు. తొలి విడతలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు అవకాశం కల్పిస్తామన్నారు. ఇక ఆదివాసీలు, ఐటీడీఏల పరిధిలో చెంచులు, ఆది వాసీ ప్రజలకు ప్రత్యేకంగా కోటా కేటాయిస్తామన్నారు. నియోజకవర్గానికి కేటాయించే 3500 ఇళ్లతో సంబంధం లేకుండా వారికి ప్రత్యేకంగా కోటా కేటాయిం చనున్నట్లు తెలిపారు. గొండులు, ఆదివాసీ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఈ పథకంతో సంబంధం లేకుండా అదనంగా ఇండ్లు నిర్మిస్తామని చెప్పారు. ఐటీడీఏ ప్రాంతాల్లో ప్రత్యేక ప్యాకేజీని అందజేస్తామ న్నారు. ప్రతి మండల కేం ద్రంలో ఇంటి నిర్మాణాలకు ఒక మోడల్ హౌస్‌ను నిర్మి స్తామన్నారు. లబ్దిదారులు ఆ ఇళ్లను చూసి తమ ఇళ్ల డిజైన్ ఖరారు చేసుకోవ చ్చునని చెప్పారు. మొత్తం నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో రూ.5 లక్షలు జమ చేయనున్నట్లు సీఎం రేవంత్ వెల్లడించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ హుస్సేన్ పరామర్శించిన జూపల్లి భాస్కరరావు



**చారగొండ, డిసెంబర్ 5 ప్రజా స్వేచ్ఛ**

చారగొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామం వద్ద రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన హుస్సేన్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, హుస్సేన్ ను పరామర్శించి వందనం తెలిపారు. హుస్సేన్ ను వెల్దండ మండలంలోని యెన్నం హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పరామర్శించిన వారిలో కుమ్మరి నిరంజన్ తదితరులు ఉన్నారు.

# మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ కు ఘన సన్మానం






**ఆమనగల్లు, డిసెంబర్ 5 ప్రజా స్వేచ్ఛ**

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా వస్పుల శ్రీకాంత్ బుధవారం విడుదలైన ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ కు అభినందనలు తెలిపారు. శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, అజీమ్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీం, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, కరీం, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, కండె సాయి, హరిలాల్, అజీజ్, రఫీ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విశ్వకర్మ కుటుంబానికి అండ శ్రీ శ్రీ విశ్వకర్మ సంగం



**రంగారెడ్డి జిల్లా 05డిసెంబర్ ప్రజా స్వేచ్ఛ**

తలకొండపల్లి లోని నిరుపేద విశ్వకర్మ కుటుంబానికి చెందిన కలకొండ మాధవాచారి గత 5 రోజులక్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మాధవా చారికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వారి కుటుంబ దీన పరిస్థితిని తెలుసుకొన్న శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంగం కోశాధికారి బండోజు రవి చారి వెంటనే స్పందించి స్థానిక విశ్వకర్మ మిత్రులు మరియు బండోజు రవి చారి స్నేహితుల సహకారంతో గురువారం కలకొండ మాధవా చారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంగం రాష్ట్ర అధ్యక్షులు నారోజు కుమారస్వామి చారి, హరికాంత్ చారి, ప్రకాష్, చంద్రశేఖర్, యాదయ్య, వెంకటేష్, కృష్ణా తదితరులు ఉన్నారు.

